బందరు నైజాంకు పోతుందా?
—4-వ పేజీ

ఇండియాకు అమెరికా సహాయం
—2-వ పేజీ

ఆంధ్రపత్రిక.

ఆసియా నుంచి దయచేయండి
—3-వ పేజీ

మిత్రరాజ్యాలకు బ్రిటన్ బాకీ
—4-వ పేజీ

316273

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | MONDAY. 9th July, 1945. | No. 83. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

ఆజాద్, నెహ్రూ, పటేల్, జిన్నాగార్ల పేర్లతో కాంగ్రెసు జాబితా

శ్యామప్రసాద్ పేరుకూడా?

రాష్ట్రపతి కార్యదర్శి ద్వారా వైస్రాయికి అందజేశారు

లార్డ్ వేవెల్‌కు మౌలానా సాహెబు ఉత్తరం

ఇక బాధ్యత అంతా వైస్రాయిదేనని సూచన

సిమ్లా, జులై 7: కొత్తగా ఏర్పడనున్న వైస్రాయి కార్యవర్గానికి కాంగ్రెస్‌వారు సూచించిన పేర్ల జాబితాను మౌలానా ఆజాద్ ప్రత్యేక కార్యదర్శిద్వారా వైస్రాయి ప్రత్యేక కార్యదర్శి అయిన సర్ ఇవాన్ జెంకిన్స్‌కు ఈ సాయంకాలం 7-30 కు అందచేశారు.

ఈ జాబితాతోపాటు మౌలానా ఆజాద్ వైస్రాయికి ఒక ఉత్తరం కూడా పంపారు.

పేర్ల జాబితానూ, ఆజాద్ ఉత్తరాన్నీ మహాత్మాగాంధి ఆమోదించాడు.

కాంగ్రెస్‌వారు పంపిన జాబితాలో ఈ దిగువపేర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్, పండిత జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, జనాబ్ అసఫ్‌అలీ, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, మరొక కాంగ్రెసేతర హిందువు, జనాబ్ మహమ్మదాలీ జిన్నా, నవాబ్‌జాదా లియాకత్ అలీఖాన్, నవాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌ఖాన్, మాస్టర్ తారాసింగ్, సర్ ఆర్దేశ్వర్‌దళాల్, రాజకుమారి అమృత కౌర్, మునుస్వామిపిళ్లై, మరొక షెడ్యూల్డ్‌జాతి ప్రతినిధి.

మహాత్మాగాంధి ఆమోదం

ఇవ్వాళ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సాయంకాలం 4-45 కు పూర్తి అయింది. మౌలానా ఆజాద్ వెంటనే మహాత్మాగాంధి బసకువెళ్లి పేర్ల జాబితానూ, తాను వైస్రాయ్‌కి వ్రాసిన జాబునూ మహాత్మాగాంధికి చూపించి, 2 గంటలసేపు సంప్రతించి, ఆయన ఆమోదం పొందాడు.

ఆజాద్ గాంధిజీ బసనుంచి ఆరన్స్ డెల్‌కు వచ్చినతర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ జాబితాను పంపడానికిపిన ఆలస్యం ఆఖరిక్షణంలో ఏవో మార్పులు చేయవలసి రావడంవల్ల కాదని తెలియచేశాడు.

ఆలస్యానికి కారణం

పేర్ల జాబితాను కాంగ్రెస్ కార్యవర్గంవారు నిన్నటే తయారు చేశారు. ఇవ్వాళ పొద్దున కాంగ్రెస్ కార్యవర్గం వారూ, సిమ్లా సమావేశానికి ఆహూతులైన ఇతర కాంగ్రెస్ నాయకులూ సమావేశమై జాబితాను పరిశీలించారు. కార్యవర్గం తయారుచేసిన జాబితాకు కాంగ్రెస్ ఆహూతులు కొన్ని మార్పులు సూచించారు. దానిమీద కార్యవర్గంవారు మధ్యాహ్నం మహాత్మాగాంధితో సంప్రతించి జాబితా విషయమై పునరాలోచన చేయవలసివచ్చింది.

పునరాలోచన తర్వాత పొద్దున కాంగ్రెస్ ఆహూతులుసూచించిన మార్పులను చేశారు. వైస్రాయ్‌కి ఉత్తరం వ్రాయడానికి ఆజాద్‌కు అధికారం ఇచ్చారు.

మధ్యాహ్నం 2 గంటలకే పంపవలసిన జాబితాను సాయంత్రం 7 గంటల వరకూ పంపలేకపోవడానికి ఇదే కారణం.

వైస్రాయ్‌కి పంపిన ఉత్తరాన్ని ఆజాద్, నెహ్రూ, పటేల్, ముస్గురూ మహాత్మాగాంధితో రెండు గంటలసేపు కూర్చొని; బాగా ఆలోచించి వ్రాశారు.

లీగ్‌వారి షరతులు

ముస్లింలీగు తప్ప, సిమ్లా సమావేశంలో పాల్గొంటున్న మిగతా అన్నిపార్టీలవారూ తమతమ జాబితాలను వైస్రాయ్‌కి అందచేశారు.

లీగు అధ్యక్షుడు వైస్రాయ్‌ని కొన్ని అంశాలను స్పష్టపరచవలసిందని కోరాడు. దీనితో మళ్లీ వేవెల్‌చెయ్యి పైదవుతోంది. అని ఆ. ప్రె. రాజకీయ విలేఖరి వ్రాశాడు.

నడమంత్రపు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు సిమ్లా సమావేశంలో జరుగుతున్న ప్రయత్నాలు ఫలించడం వైస్రాయి

(2 వ పేజీ చూడుడు)

స్టాలిన్-సూంగ్ సంప్రతింపులు

బాగానేజరుగుతున్నాయని అభిప్రాయం

మాస్కో, జులై 7: మార్షల్ స్టాలిన్, టి. వి. సూంగ్ మరొకసారి కలుసుకొన్నారని తెలుస్తోంది. అంటే ఇప్పటికి రెండుసార్లు కలుసుకొన్నారన్న మాట. ఈ రెండు సమావేశాలలో మొత్తం మూడు గంటలసేపు సంభాషణలు జరిగాయట. రష్యన్ భాషలో బాగా నూట్లాడగల చైనా విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి విక్టర్ హ్యూ దుభాషిగా వ్యవహరిస్తున్నాడు.

ప్రస్తుతం సంప్రతింపులలో విరామం ఏర్పడింది. చైనావారు చుంకింగ్‌లో సంప్రతిస్తున్నారు.

సంప్రతింపులు బాగానే జరుగుతున్నాయనీ, ప్రధానసమస్య లన్నిటినీ చర్చించనయిందనీ రాయబారవర్గంలోని వారు ఉత్సాహంతో ఉన్నారు.

అసలు సూంగ్ వచ్చిన ఉద్దేశంఏమిటో, చర్చింపబడుతున్న విషయాలేమిటో ఇంకా ఊహలుగానే ఉన్నాయి. కాని, ఈవిషయమై ఎప్పటికప్పుడు బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలకు తెలియచేస్తున్నారన్నదాన్నిబట్టి మిత్రరాజ్యాలమధ్య సభ్యత విషయమై మాట్లాడుతున్నారను కోవచ్చు.

భాషాప్రయుక్త రాష్ట్రవిభజన

భావిప్రభుత్వంపైవున్న బ్రహ్మాండమైన బాధ్యత: డా॥ పట్టాభి సీతారామయ్యగారి వివరణ

సిమ్లా, జులై 7: డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు సిమ్లాలోసాక్, ఇండియా క్లబ్బులో ప్రసంగిస్తూ నాయకులున్నూ ప్రభుత్వమున్నూ పెద్ద బ్రహ్మాండమయినపని సాగించవలసిఉంది. ఈ దేశ రాజ్య నిర్వహణము అంగీకరించడముతో చాలా క్లిష్టపరిస్థితులకు ఉత్తరాధికారులము అవుతున్నాము. అన్ని ఉపజాతుల అభివృద్ధికిన్నీ మీరు పూనుకొనవలెను. రాష్ట్రములను ప్రాంతీయ సిద్ధాంతాలనుబట్టిన్నీ భాషాప్రయుక్తముగా విభాగము చేయవలెను. శాసనసభలలో మన భాషలోనే మనము ప్రసంగాలు చేయవలెను. కావేరిగంగానదులను రెంటిని కాలువలతో కలిపివేయవలెను. వ్యవసాయాన్ని ఫలవంతము చేయవలెను. అందరికీ కూడూనుడ్డా ఉండేట్లు చేయవలెను. మనమీద పెద్దభారము పడ్డది. ఇదంతా మనము నిర్వహిస్తామని నాఅభిప్రాయము.

"ఇండియాను వదిలిపెట్టి పొమ్మనిచేసిన తీర్మానము ద్వేషమువల్ల కానీ అసూయవల్ల కానీ చేయలేదు. కేవలము ప్రపంచశాంతిని కాంక్షించి ఆ తీర్మానము చేసినాము. ఎంతకాలము అయితే భారతవర్షము దాస్యములో ఉంటుందో అంతకాలమున్నూ ఇతరప్రభుత్వాలను ఆకర్షిస్తూనే ఉంటుంది.... గ్రామపరిశ్రమలను అభివృద్ధిచేయవలెను. ఇద్దరును పెంపొందించవలెను.

రాజప్రతినిధి ఇష్టప్రకారం వివిధ శాఖల విభజన?

1937 నాటి అభయహస్తాలేవీ ఇప్పుడు లేవు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, జూలై 7: కాంగ్రెసు వర్కింగు కమిటీవారు యీ క్రింది పేర్ల జాబితాను వైస్రాయి కార్యవర్గములో చేర్చుకోబడు నిమిత్తమై సిఫార్సు చేస్తూ వైస్రాయికి దాఖలుచేసిరని తెలియుచున్నది.

(1) ఆజాదు (2) అసఫాలీ (3) నెహ్రూ (4) సర్దారు వల్లభాయి పటేలు (5) బాబు రాజేంద్రప్రసాదు (6) డా॥ శ్యామప్రసాదు ముఖర్జీ (హిందూమహాసభ అధ్యక్షుడు) (7) సర్ చింతామణి దేశముఖుగారు (రిజర్వు బ్యాంకు గవర్నరు) (8) ఆర్. యన్. జాస్ (బెంగాలు నిమ్నజాతుల ప్రతినిధి) (9) మునిస్వామి పిళ్లై (మద్రాసు నిమ్నజాతుల ప్రతినిధి) (10) సర్ అర్దేషీరుదళాలు (11) జిన్నా (12) లియాఖత్ ఆలీ (13) నవాబ్ ఇస్మాయిల్ ఖాన్ (14) తారాసింగు (15) సర్ మూరాజ్‌సింగు లేదా రాజకుమారీ అమృత్‌కౌర్‌గార్లు.

వివిధవర్గములన్నింటి తరఫున ప్రతినిధులను నిర్ణయించి వారివారి అర్హతలను బట్టి స్పష్టలు లేకుండా సమన్వయించి జాబితా తయారు చేయడం చాలా కష్టమైనపని అయినప్పటికి యీ దుస్తరమైన కార్యమును కాంగ్రెసు వర్కింగుకమిటీ సాధించింది. ఎవరికి యే వ్యవహారశాఖాధికారమును ఒప్పజెప్పవలెనో అదికూడా నిర్ణయించింది. ఏమైనప్పటికీ వైస్రాయి తన కిష్టమైనవారికి ఆయా శాఖాధికారములను ఒప్పజెప్పుతాడు. కాని, అట్టి అధికారములను నిర్వహించగల వారెవరో ఆలోచించి అట్టివారినే కాంగ్రెసువర్కింగుకమిటీ తమ జాబితాలో చేర్చాలి. ముస్లింలీగు ప్రతినిధులు తమకు యేయే వ్యవహార శాఖాధికారములు కావలెనని కోరుతారో ఊహించడానికి వీలులేకుండా ఉంది.

(2 వ పేజీలో)

జిన్నాకు వైస్రాయి పిలుపు

8 తేదీసాయంత్రం 5-30 కు ఉభయుల సమావేశం

సిమ్లా, జులై 8: ముస్లింలీగు కార్యసంఘ సమావేశం జరుగుచుండగా 11-15 కు వైస్రాయి ప్రైవేట్ సెక్రటరీ వ్రాసిన ఉత్తరం జిన్నాగారికి అందజేయబడింది. నిన్న వైస్రాయికి జిన్నా పంపిన ఉత్తరానికి యిది సమాధానం అనుకుంటున్నారు. ఇది ప్రత్యుత్తరమే అయితే లీగు కార్యసంఘానికి నివేదించవలసినది.

ఈ మధ్యాహ్నం స్వయంగా మాట్లాడవలెనని వైస్రాయి జిన్నాను ఆహ్వానిస్తూ యీ ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది.

లీగ్ కార్యసంఘసభ్యుడు కాజీ మహమ్మద్ ఇసా సమావేశంలోనుంచివచ్చి జిన్నా వైస్రాయిని సాయంత్రం 5-30 కు వైస్రాయి భవంతిలో కలుసుకుంటానని వైస్రాయి ప్రైవేటుసెక్రటరీకి టెలిఫోన్ చేసి చెప్పాడు.

సిమ్లా, జులై 8: కాంగ్రెస్ కార్యసంఘం ఈ మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రపతి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అధ్యక్షతన గాంధిమహాత్ముని విడిది గృహం నూనర్‌విల్‌లో సమావేశమైనది.

జిన్నా వైఖరి: ముస్లిముల ఏవగింపు

వైస్రాయికి లీగ్ పంపిన లేఖావిశేషా లేమిటి?

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, జులై 7: కాంగ్రెస్ కార్యవర్గం మాదిరే ముస్లింలీగ్ కార్యవర్గం కూడా అతి రహస్యంగా సమావేశం అయింది. తలుపులు బిగించుకొని మరీ చర్చలు జరిపినారు. అయితే మూడుసార్లు సమావేశమై నిర్ణయాలుచేసి వైస్రాయికి పంపివేయకలిగింది. ఈ లీగ్ నిర్ణయాలు దేనికి సంబంధించినవి? కాంగ్రెసు మాదిరే పేర్లజాబితాను తయారుచేసి పంపినారా లేక- ఇంకేమైనా సందేహాలను తెల్పుతూ వాటిని నివృత్తిచేయవలసిందని కోరుతూ ఒక జాబితాను పంపినారా?

కొన్ని అంశముల సరించి రాజప్రతినిధి వివరణమును కోరుతూ గావింపబడిన ఏకగ్రీవ తీర్మానము రాజప్రతినిధికి అందజేసినట్లు తెలుస్తున్నది. ఏ విషయములమీద రాజప్రతినిధి విశదీకరణమును కోరినారంటే ఎవ్వరూ చెప్పలేకుండా ఉన్నారు. అతి రహస్యంగా వుంచినారు. కాని సభ్యుల జాబితాను మాత్రం పంపలేదనిమాత్రం తెలుస్తున్నది. రాజప్రతినిధి విశదీకరణకు లీగ్ హైకమాండు సంతృప్తి చెందకపోయినా, కార్యవర్గసభ్యుల జాబితాను పంపకపోయినా లీగ్‌వర్గాలలో అసంతృప్తి ఏర్పడగలదని కొందరంటున్నారు.

కార్యవర్గ సమావేశంలోనే జిన్నాగారి ధోరణి చాలామందిసభ్యులు ఏవగించుకున్నట్లు తెలుస్తుంది. అయినా ఆయన మాటకు ఎదురులేదు.

లీగ్ ఇన్నాళ్లనుంచి అత్యంత ప్రధానంగా ఎంచుకూడాన్న, కాంక్షించుతూ ఉన్న పాకిస్తాన్‌గాని, ఇతరవర్గాలతో సమానత్వం, రాష్ట్రములలో సంకీర్ణ మంత్రివర్గాలు, ఇవేవీ ఇప్పుడు లభించడం లేదని జిన్నాగారు కార్యవర్గసభ్యులకు తెలిపినారు.

వేవెల్ ప్రతిపాదనలను అంగీకరించి పని చేసినా లక్ష్యాన్నిగ్రహం లభించదని స్పష్టం చేసినారు. ప్రతికూలపక్షంలో ఉన్నందువల్లనే లీగుకు ప్రయోజనం ఉందని జిన్నాగారు సభ్యులకు నచ్చచెప్పినారు. ఇంక కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపినా ప్రయోజనము లేదని చెప్పినారట. అందుకు సమయం మించిపోవడం కారణంకాదు. కాంగ్రెస్ వైఖరి లీగ్ లక్ష్యానికి పూర్తిగా విరుద్ధంగా ఉందని కార్యవర్గంలో ప్రకటించినారు.

జిన్నాగారింకా ఇలాకూడా చెప్పినారట.

"కొందరు ముస్లింలను క్రిస్టాక్రిప్స్‌వారికి మద్దత్తు ఇచ్చి లీగ్‌ను బలహీనపరచడానికి కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఈవిధంగా లీగ్ ప్రాతినిధ్య అర్హతను తగ్గించి కాంగ్రెసే జాతీయసంస్థ అనే అభిప్రాయాన్ని ప్రచారం చేయడానికి ప్రయత్నించుకూడా ఉన్నారు. ఈప్రయత్నాన్ని మనం ప్రతిఘటించాలి. రాబోయే ఎన్నికల్లో లీగ్ తన ప్రాతినిధ్యార్హతను, బలాన్ని ప్రదర్శించుకోవాలి, అంతవరకూ తొందరపడి ఏమీచేయరాదు."

జిన్నాగారి ఈ ప్రసంగం విన్నతరువాత అంతకుపూర్వం కాంగ్రెస్ లీగ్ ఒడంబడికకు ప్రయత్నిస్తూఉన్న లీగ్ ప్రముఖులు కొందరు ఆ ప్రయత్నాలనన్నింటినీ విరమించినారు.

రాజప్రతినిధికి పంపిన జాబులో లీగ్ కార్యవర్గం ఈక్రింది విషయములను స్పష్టం చేయవలసిందని కోరినట్లు తెలుస్తూఉంది.

(1) భారత ముస్లింలందరికీ లీగ్ ప్రతినిధిసంస్థ అని అంగీకరిస్తారా లేదా.

(2) కార్యవర్గంలో ముస్లింలకొరకు ప్రత్యేకింపబడిన స్థానాలకు లీగ్ ప్రతినిధులనే నియమించుతారా లేదా?

(3) ఈకొత్తప్రభుత్వం ఏర్పాటుచేయవల్ల పాకిస్తాన్ ఏమవుతుంది?

(4) కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతోబాటు, రాష్ట్రాలలోనూ సంకీర్ణ మంత్రివర్గాలనుకూడా ఏర్పాటు చేస్తారా లేదా?

(5) రాష్ట్రశాసన సభలకూ, కేంద్ర శాసన సభలకుకూడా వెంటనే ఎన్నికలు జరుపుతారా లేదా?

రాజప్రతినిధి సమాధానం సంతృప్తికరంగా ఉంటుందని లీగ్ ప్రముఖులే ఊహించడంలేదు. కనుక తీవ్రమైన చర్యలను తీసుకోవడం ఇప్పుడు మంచిది కాదని లీగ్ పెద్దలు భావిస్తున్నారు.

బి. జి. ఖేర్ ప్రణాళిక

సిమ్లా, జూలై 7: బొంబాయి మాజీ ప్రధాని శ్రీ బి. జి. ఖేర్‌గారు భారతదేశంలోని అణివిజాతులవారి సముద్ధరణకు ఒక ప్రణాళిక తయారుచేశారు. ఒక సంఘం ఏర్పడాలనీ, ఆ సంఘం హరిజన సేవక సంఘంమాదిరిగా పనిచేయాలనీ ఆయన సూచించాడు. ఈ ప్రణాళికను గాంధిజీ ఆమోదంకొరకు ఆయనకు అందచేశారు.

సిమ్లాకు విచిత్ర తంతివార్తలు!

సిమ్లా, జులై 7: ఇప్పుడు సిమ్లాలో నలిగి పోతున్నవారు టెలిగ్రాఫ్ ఆఫీసువారు. నాయకులపని ఉపన్యాసాలు చేయటము వచ్చిన వార్తలను చదువుకోవటము గానూ ఉంది. వందలకొద్దీ టెలిగ్రాములు వస్తూనే ఉంటవి. ఇక ఆ తంతివార్తలలో వచ్చే విషయము ఏపార్టీనో బలపరచడమో లేకపోతే మొదటినుంచీ చివరవరకూ ఖండించడమో జరుగుతూ ఉంటుంది.

ఇందులో కొన్ని తంతివార్తలు మరీ విచిత్రముగా ఉంటవి. నిన్న కాంగ్రెసు అధ్యక్షునికి వచ్చిన తంతివార్తలలో జాతకాలు గుణించే జ్యోషి ఒకడు అన్ని పార్టీ నాయకుల జాతకాలున్నూ గుణించినట్లున్నూ ఆ గుణకారాన్నిబట్టి తన అభిప్రాయాన్ని తెలియజేసినాడు. ఈ తంతివార్త పశ్చిమ హిందుస్థానమునుంచి వచ్చింది. ఇంకొక తంతివార్త నూతన ప్రభుత్వము ఏర్పడగానే పంచదార రేషన్ను రెట్టింపు చేయవలసింది అంటూ సంయుక్త రాష్ట్రములనుంచి వచ్చింది. ఈ పంచదార రేషనింగ్‌ను గురించి జవాహర్‌లాల్ నెహ్రూకు ఇంకొక విధముగా వచ్చింది. "అహమ్మద్ నగరములో మాకు గోధుమకు ఒక అవున్సు పంచదార మాత్రమే యిస్తున్నారు. ఇతర చోట్ల ఉన్న మీకు ఎక్కువ ఇస్తున్నారు."

లండను, జులై 7: భారత సినిమా పారిశ్రామికుల ప్రతినిధులు రేపు భారతదేశమునుండి బయలుదేరుచున్నారు. జులై 10 తేదీ మంగళవారమునాడు వారి రాచ్చుటకి వస్తురని అనుకొనుచున్నారు.

పర్లాకిమిడి రాజా-నేషనలిస్టుపార్టి

కటక్, జులై 7: ఒరిస్సారాష్ట్రము మాజీ ప్రధానామాత్యుడు పర్లాకిమిడి మహారాజా నేషనలిస్టుపార్టివారు అంగీకరించిన సభ్యులపట్టి సిమ్లాకు రాజప్రతినిధికి పంపించినాడు.

స్వరాజ్యపార్టి సభ్యుడున్నూ మాజీ పార్లమెంటరి కార్యదర్శియున్నూ అయిన స్వాకేశంకర్‌రాయ్ నేషనలిస్టుపార్టి నిర్ణయాన్ని బలపరుస్తూ పర్లాకిమిడి రాజాకు ఉత్తరము వ్రాసినాడు.

సిమ్లా, జులై 7: ముస్లింలీగు వర్కింగ్ కమిటీవారు కేంద్రములోనూ రాష్ట్రములలోనూ ముస్లింలీగు పార్లమెంటరి బోర్డులను గురించి సంప్రదింపులను చేయదలచుకొన్నట్లు తెలుస్తూఉంది.

కేశములు

అందమయిన కేశములు సంశోధనపూర్వముగా రావచ్చును. అయితే ఎక్కువగా కేశవర్ధిని వలనను మరియు చిన్నతనములో తీసికొన్న శ్రద్ధవలనను కేశసౌభాగ్యము శాశ్వతముగా నుండగలదు. చిన్నతనంలోనే కేశవర్ధినితో కేశముల ఆరోగ్యమునకు పునాది వేయుడు; మీపిల్లలకు అకాలములో నెరయుట, బట్టతల లేర్పడుటతప్పించుడు.

బలహీనములైన చేశములలో కండరములను వృద్ధిచేయగల్గునట్లు బొత్తిగా జంట్రుకలే లేని తలలలో సైతము కేశవర్ధినితో కేశములు వృద్ధిచేయ వచ్చును. మీపిల్లలకు మంచి అందమైనకేశములు పెంచగలమార్గ మున్నపుడు ఇతరుల పిల్లలను చూచి ఉసూయపడెదరేల? మీపిల్లల విషయమై అశ్రద్ధచేసి కృంగకుడు.

ఆమెకు ప్రతిసమయ దీర్ఘమై అందమైన కుంతలముల నిచ్చుటకు వాడుడు.
కేశవర్ధిని అ. 12, కేశవర్ధిని పౌడరు అ. 12, కేశవర్ధిని క్రీ రు. 1.
ప్యాకింగు పోస్టేజి అధికము. వర్తకు లందరివద్దను దొరకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,
158, తిరుపెంకటస్వామి రోడ్డు, ఆర్. యన్. పురము - కోయంబత్తూరు.

ఇండియా గవర్నమెంటు

1950 సం॥వు 2½% బాండ్లు

దాదాపు రు. 20 కోట్ల వరకు తీసికొనబడును.

1945 జులై 16-వ తేదీ ప్రారంభించి నోటీసు లేకుండా ఆరోజునే ముగింపు చేయబడును.

జారీచేయు వెల

రు. 100/- లకు రు. 100/- (నామినల్)

చందాలు నగదుగాను చెక్కులద్వారాగాను తీసికొనబడును.

బాంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసు లందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలోను, ఇతర చోట్ల యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలోను దరఖాస్తులు తీసికొనబడును.

పూర్తి వివరములు పై ఆఫీసులలో దేనిలోనైనను యే ట్రెజరీవద్దనైనను తెలిసికొనవచ్చును.

భారతదేశానికి అమెరికా సాయం చేయదు

హృదయనాథ కుంజ్రూ ఉపన్యాసము

పూనా జులై 7: పండిత హృదయనాథ కుంజ్రు పూనాలో సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసయిటి సభ్యుల సమావేశములో అమెరికాను గురించి తన అభిప్రాయాలను చెపుతూ అమెరికావారు స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామికాన్నీ అపారముగా విశ్వసిస్తున్నారనీ ఆదేవారి గొప్ప తనను అనిన్నీ వివరించినాడు.

అమెరికావారు సామ్రాజ్య వాసనలు ఏ మాత్రమూ లేని స్వతంత్రులు. వారు స్వాతంత్ర్యము అనుభవించడమే కాకుండా ప్రతిజాతినీ స్వాతంత్ర్యము అనుభవించవలెనని వారి పరమవిశ్వాసము. ప్రతివ్యక్తియూ స్వతంత్రుడుగా ఉండడమే వారి ప్రత్యేకత. ఆర్థికముగా హెచ్చుతగ్గులు గల వ్యక్తులందరున్నూ సరిసమాన ప్రతిపత్తి గలవారుగానే ప్రవర్తిస్తారు. సామాన్యకార్మికునున్నూ ఇంజ్లలో పనిచేసే నాకరునున్నూ వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తారు. ఇది ఎవరికయినా గోచరించక తప్పదు. ఒక జాతి ఇంకొక జాతిని పరిపాలించడము అనేది వారు నమ్మరు అంటే అతిశయోక్తికాదు.

ప్రతివారి జీవిత ప్రమాణాన్నీ హెచ్చించి ప్రతివారూ సమస్త సుఖాలూ అనుభవించేట్లు చేయవలెనని వారికాంక్ష.

ఒక్క విషయము మాత్రము బాధాకరము అయిందని చెప్పకతప్పదు. అమెరికాలో ఒక కోటీ ముప్పయి లక్షలమంది నీగ్రోలు ఉన్నారు. వీరు జనాభాలో నూటికి పదిమందిగా ఉన్నారు. వీరి విషయములో అమెరికావారి ప్రవర్తన ఏమీ బాగాలేదు. ఇది అమెరికావారి ప్రవర్తనలో ఒక మచ్చుగా ఉంది. అంతే స్వాతంత్ర్య పరాయణులు, హెచ్చు తగ్గులను పాటించనివారు ఈ నీగ్రోల విషయములో ఇలా ఎందుకు ఉంటున్నారో అర్థము కాలేదు. జాతిభేదాన్ని పట్టినవారిని వేరు చేస్తున్నారు. అయితే నీగ్రోలనుకూడా సరిసమాన ప్రతిపత్తితో చూడవలెననే ప్రయత్నమున్నూ లేకపోలేదు.

భారతదేశ విషయములో వారు అభిమానముతోనూ స్నేహముతోనూ ఉంటున్నారు. భారతవర్ష స్వాతంత్ర్యముతో ఈప్రపంచములో సామ్రాజ్యపద్ధతి విధ్వంసము అయిపోతుంది అని వారి అభిప్రాయము. అయితే లౌకిక జీవనముచేస్తూన్న పెద్దలు ఎవరున్నూ బహిరంగముగా తమ అభిప్రాయాలను వెల్లడించరు. వార్తాపత్రికలు భారతదేశాన్ని సరిగా చిత్రించలేవు. అరుదుగా వార్తలను ప్రకటిస్తూ ఉంటవి. కాని గ్రీసు విషయములో కాని ఇటలీ విషయములో కాని బ్రిటిషు వైఖరిని తరుచూ విమర్శిస్తూ ఉంటవి. భారతదేశ విషయములో పత్రికలన్నీ మూగనోముపట్టినవి. ఇందుకు అనేక కారణాలు ఉన్నవి. ఆసియాఖండ విషయాలకంటే యూరపు విషయాలలో అమెరికావారు ఎక్కువగా ప్రమేయము కల్పించుకొంటారనే కారణము నిజము కావచ్చును. అది పాశ్చాత్య దేశము కాబట్టి యూరపుతో దానికి సామ్యముఉంది. కాని ఆసియాఖండముతో సామ్యములేదు. యూరపులో చిన్న చిన్న దేశాలతో అమెరికాకు సంబంధము ఉన్నట్టు భావిస్తున్నది. కాని ఇండియాతో సంబంధముఉన్నట్టు భావించడములేదు. దీనికి తోడు బ్రిటిషు ప్రచారమున్నూ అమెరికన్ వాక్యులను వార్తాపత్రికలను వశము చేసుకోక పోలేదు.

ఇంగ్లండునుంచి తరచూ బ్రిటిషు ప్రచారకులు అమెరికా వెళ్లి, ఇండియాను గురించి యింకా ఇతర సమస్యలను గురించిన్నీ ప్రచారము చేస్తూ ఉంటారు. అమెరికాలో బ్రిటిషు రాయబారి ఇంకా ఇతర బ్రిటిషు అధికారులున్నూ ఒక తరగని అమెరికనులకు ఇండియాను గురించి విపరీతాభిప్రాయాలు కలిగేటట్లు చేయకలిగినారు.

ఇండియా సమస్య చాలా క్లిష్టము అయినదనిన్నీ ప్రత్యేకముగా భారతదేశాన్ని ఎరిగినవారికే ఆ సమస్య బోధపడుతుందనిన్నీ అందరూ సులభముగా హిందూదేశాన్ని గురించి తెలుసుకోవాలనే అభిప్రాయాన్ని బ్రిటిషువారు రగుల్కొల్పినారు.

హిందూదేశానికి అమెరికా తోడు పడుతుంది. అవకోడానికి వీలులేదు. ఈ యుద్ధములో బ్రిటను అమెరికాలు అన్యోన్యాశ్రయదేశాలు అయినవి. ఈనాడు ముందు పెద్ద రాజ్యాలవారిలోనూ బ్రిటిషువారు బలహీనముగా ఉంటే ఉండవచ్చును. కాని అమెరికావారికి బ్రిటిషువారికి సహాయ సంపత్తి కావలసిఉంది. బ్రిటిషువారి అమెరికావారి నైతిక సాయమున్నూ కావలసిఉంది.

కిరణాలు

(3 వ పేజీ తరువాయి)

సంశే అది భారత ప్రభుత్వ కొత్త హోదాకు తగినట్లు, హిజ్ ఎక్సలెన్సీ అనే దానికంటే ఎక్కువైనదనే ఉద్దేశంతో) ఇతరులు సూచించిన జాబితాలు చూసి చూసి విసుగు పుట్టినప్పుడు ఆయన ఈ జాబితాచూస్తే ఇది చాలా బాగా ఉండడమే కాకుండా ఉపారు కలిగిస్తుంది.

రాజాజీ నాకు ఆదర్శం అనుకొన్నప్పుడు నేను దేనికైనా సరే ఒప్పుకొంటాను! సర్దార్ నాకు ఆదర్శం అనుకొన్నప్పుడు ఉత్తమమైనవారినే ఏరుకొంటాను. జనాబ్ జిన్నా కోరికలు సవ్యమైనవని ఒప్పుకొని సమాన ప్రాతినిధ్యానికి అంగీకరిస్తాను. అమెరీని మెచ్చుకొని వైస్రాయ్ వీటో అధికారాన్ని తన ఇష్టం వచ్చినటు ఉపయోగించుకొనే అవకాశం పూర్తిగా ఇవ్వాలంటాను.

సవర్ణహిందువుల తరఫున నేను ఈ దిగువవారిని సూచిస్తున్నాను: కామ్రేడ్ పి. సి. జోషి (విదేశవ్యవహారాలు); శ్రీ కౌనూగాంధి (సమాచారశాఖ); వీర్ భాటీ (లా అండ్ ఆర్డర్); శ్రీ అవినాశలింగం (పురుషబలగం); రైట్ నరబుల్ శ్రీనివాసశాస్త్రి (సంస్కృతి); శ్రీమతి చాందీబీబీ (స్త్రీ బలగం).

ముస్లిములు: హిజ్ హైనెస్ ది ఆగాఖాన్ (ఆర్థికవ్యవహారాలు. జీతం మనిషి తూకానికి తూగినంత వజ్రాలరూపాన ఇవ్వాలి); అల్లామామస్రీకి (స్వంత సైన్యాలు); ఖ్వాజాహబీబ్ నిజామీ (విద్య); జనాబ్ ఫజ్లుల్-హక్ (జాతీయ స్థైర్యం); మేజర్ సర్ షేర్ మొహమ్మద్ ఖాన్ (బ్రిటిష్ సంబంధాలశాఖ); మొహమ్మద్ యామిన్ ఖాన్ (ఏడైనా పాతశాఖ); మేజర్ ఖిజర్ హయ్యత్ ఖాన్ (అభివృద్ధిశాఖ).

పార్సీ:—శ్రీ బి. ఎఫ్. బరూచా (ఉత్తర ప్రత్యుత్తరాలు). జాబితా (షెడ్యూల్డ్) జాతులు:—శ్రీ ఎన్. శివరాజ్ (నిషేధం); భారతక్రైస్తవులు:—సర్ ఎస్. ఇ. రంగనాథన్ (విదేశవ్యవహారాలు, ముఖ్యంగా దిరీస్)

నాజాబితాలో జాబితా జాతులకు ఒక ప్రతినిధినే సూచించినందుకు అభ్యంతరం రావచ్చు. కాని డాక్టర్ అంబేద్కర్ని పెర్మనెంట్ డిప్యూటీ వైస్రాయిగా నియమించాలని నాసూచన. అప్పుడు తమకు తగిన ప్రాతినిధ్యమే లభించిందని వారు తృప్తిపడతారు.

పోతే సవర్ణహిందువుల స్థానాలు కొన్నిటిని కాంగ్రెసేతరజాతులకు కట్టిపెట్టినందుకు కాంగ్రెస్ వారు అభ్యంతరం చెప్పవచ్చు. ఏమైనప్పటికి శ్రీ ప్యారీలాల్‌ను మంత్రివర్గం అంతటికీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తే వారి నిరాశా తొలగుతుంది.

భూలాభాయ్ దేశాయ్, రాజగోపాలాచారిగార్లు నిలువు ఫోటోలు మంత్రివర్గం గదిలో ఉండాలని శాసనం జరగాలి. ఏమంటే వారి జాబితా కనపడుతూండకపోయినట్లయితే కార్యవర్గం తీవ్రధోరణీ, ఇంకా మించితే విప్లవధోరణీ అవలంబించవచ్చు.

శ్రీమతి సరోజినీదేవి, శ్రీమతి సుబ్బరాయన్, శ్రీమతి కమలాదేవిగార్లు శ్రీమతి చాందీబీబీకంటే సమర్థులని తెలియనివారెవరైనా అనవచ్చు. గుర్రంమీద కూచొని రాజకీయాలలో పాల్గొనాలనే ఆమె చాందీబీబీ ఒక్కతేనన్న విషయం వారు తెలుసుకోవాలి.

ఈ ఏర్పాటు ప్రకారం జరిగితే, విదేశవ్యవహారాలశాఖ కామ్రేడ్ జోషీ ఆంతరంగిక విషయం అయిపోవచ్చునని కామ్రేడ్ లెవరైనా అనవచ్చు. ఒకవేళ అటువంటిది జరిగితే లీడర్ వేవెల్ ప్రధాని మార్షల్ స్టాలిన్ - ఈ నాయకద్వయం ఒక్కసారి సమావేశమైతే ఈ సమస్య తీరిపోతుంది.

ఇదా భారతదేశం?

"బౌద్ధ సంఘసభలో రక్తపాతం."

(కొలంబోవార్త)

కాంగ్రెస్ జాబితా

(1-వ పేజీ తరువాయి),

లీగువారికిచ్చే ప్రత్యుత్తరాలపై ఆధారపడుతుంది.

ఒకటి—కార్యవర్గంలో ఉండవలసిన ముస్లిములందరినీ తానే ఎన్నుకోవాలన్న లీగుమాటకు వైస్రాయ్ ఒప్పుకొంటాడా?

రెండు-కార్యవర్గంలో మిగతా మైనారటీల ప్రాతినిధ్యం హోదా ఏ విధంగా ఉంటుంది? జనాబ్ జిన్నా సూచించే పేర్లను అంగీకరిస్తారా? ఈ ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం వస్తేగాని లీగువారు తాము సూచించే పేర్ల జాబితాను పంపరని తెలుస్తోంది.

లీగు అధ్యక్షుని ఉత్తరానికి వైస్రాయ్ సమాధానం రేపు మధ్యాహ్నానికి వస్తుందనుకొంటున్నాను. లీగు కార్యవర్గ సమావేశం కూడా అప్పుడే జరుగుతుంది.

పరిస్థితి చాలా సున్నితంగా ఉందని ఇక్కడే అనుకొంటున్నారు.

ముస్లింలీగు మరగుల విషయమై వేవెల్ ఏ అభిప్రాయంతో ఉన్నాడో ఏమీ తెలియడంలేదు. సమావేశం ఆఖరిరోజున మాత్రం ఆతడు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, వారు వారు సూచించిన పేర్లనన్నిటినీ ఆమోదిస్తానని ఏ పార్టీకి హామీ ఇవ్వననీ, సవర్ణ హిందువులకూ, ముస్లిములకూ సమాన ప్రాతినిధ్యం ఉండేటట్లూ దేశంలోని మిగతా ప్రధానవర్గాలకు ప్రాతినిధ్యం ఉండేటట్లూ చూస్తానని అన్నాడు.

వైస్రాయ్ దగ్గర్నుంచి సమాధానం వచ్చేవరకూ తమ సంది నిర్ణయం చెప్పమని లీగువారు పట్టుదలతోనే ఉన్నారు.

ఇదిట్లా ఉండగా, కాంగ్రెస్ అధ్యక్షుడు వైస్రాయ్‌కి వేర్వేరు జాబితాతోపాటు పంపిన ఉత్తరంలో వేవెల్ పథకం ప్రకారం నడమంత్రపు ప్రభుత్వం ఏర్పడడం భారతస్వాతంత్ర్యాశయం వైపుకు వేసే మొదటి అడుగుగా ఉంటుందన్న భావం వల్ల కిటికీపోస్తున్నది. సంపూర్ణస్వాతంత్ర్యానికి దారితీస్తుందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ వేవెల్ ప్రతిపాదనలు అంగీకరిస్తున్నట్లుకూడా ఆ ఉత్తరంలో వైస్రాయికి తెలిపినారు.

కాంగ్రెసు సూచించిన జాబితాలో 5 గురు కాంగ్రెసువాదులు (ముగ్గురు హిందువులు, ఇద్దరు ముస్లిములు); ముగ్గురు ముస్లింలీగువారూ, హిందూమహాసభవారొకరూ, కాంగ్రెసేతర హిందువొకరూ, షెడ్యూల్డు కాస్టు హిందువులు ఇద్దరూ, పార్సీ ఒకరూ, భారతక్రైస్తవుల ప్రతినిధి (స్త్రీ) ఒకరూ, సిక్కు ఒకరూ ఉన్నారు. ఈ జాబితాలో కాంగ్రెస్‌కూ లీగుకూ, హిందూమహాసభకూ చెందినఅగ్రగణ్యులు ఉన్నారు.

బీహార్ హరిజన నాయకులు

బీహార్ జాతీయ హరిజననాయక ప్రముఖులు జన్నూరాయ్, రామకృష్ణులూ చౌదరీ ఇవ్వాళ గాంధిజీని సందర్శించి హరిజన సమస్యలను చర్చించారు. వారు రాజేంద్ర ప్రసాద్, శంకరరావుదేవ్ గార్లను కూడా కలుసుకొన్నారు.

బ్రిటన్ 300 కోట్ల పౌన్లు మిత్రరాజ్యాలకు బాకీ

లండను, జూలై 5: అమెరికా ద్రవ్య ప్రమాణమైన డాలరు పత్రములో ఇంగ్లాండు ప్రభుత్వం చాలా ద్రవ్యమును వినియోగించి నిల్వచేసుకొన్నదని ఇంగ్లాండు ప్రభుత్వ ఖజానాశాఖ మంత్రి యిటీవల తెలియజేశాడు. ఆ విషయమై యీవినింస్టాంపర్డు పత్రిక విమర్శిస్తూ యిలా వ్రాసింది. ఆవిధంగా అమెరికను పత్రాలలో (డాలరుల రూపంగా) బ్రిటను తన ద్రవ్యమును నిల్వచేసుకొని ఉన్నప్పటికీ, మిత్రరాజ్యాలకు బ్రిటను మొత్తంమీద 300 కోట్ల పౌనుల మొత్తమును బాకీపడియున్నది. ఈ బాకీ యానత్తూ యుద్ధంమూలంగా అయినదే.

ఏ యే దేశాలకు పౌనుల ద్రవ్యమూరకం ప్రమాణం అమలులో నున్నదో అట్టి రాజ్యాలవారు తమకు బ్రిటను యివ్వవలసిన మొత్తంలో కొంత అమెరికను డాలరు పత్రముల మూలంగా అమెరికా వేర బదాతం యివ్వవలసినదని కొన్ని మిత్రరాజ్యాలు కోరినవి. అమెరికానుంచి ఆ రాజ్యాలు తెప్పించుకోవలసిన కొన్ని ముఖ్యమైన సామగ్రుల నిమిత్తం డాలరు బదాతం కోరినవి. ఆ దేశాలు కోరినప్రకారంగా కొంతవరకు వారికి డాలరు పత్రములు ట్రాన్సఫరుచేయబడినవి.

ఈ రాజ్యాలకు బ్రిటను బాకీపడియున్న మొత్తములను బ్రిటను తీర్మానము చేయవలెనంటే, బ్రిటిషు సరకులను ఆయా రాజ్యాలకు రవాణాచేయడానికి అవకాశం స్వేచ్ఛగా ఉండాలి. బ్రిటిషు సరకుల దిగుమతులమీద వ్యాపార నిరోధకారియైన అధిక సుంక నిర్ణయాది ప్రతిబంధకములను కల్పించే యెడల, యీ బాకీ తీర్మానము సులభసాధ్యము కాజాలదు.

అయిర్లాండుకు బాకీ

డబ్లిను, జూలై 6: యుద్ధకాలంలో ఇంగ్లండుకు అయిర్లాండు సప్లయిచేసిన సరకుల తాలూకు బాకీ, సుమారు 17 కోట్లవరకు లెక్క తేలింది. ఈ మొత్తమును గూర్చి నేడు అయిర్లాండు పార్లమెంటులో చర్చ వచ్చింది. బ్రిటిష్‌వారు యీ మొత్తమును సరకుల రూపంగా తీర్మానం చేయుటకు పూనుకొనే యెడల, తీర్మానం చేయవలసిన మొత్తం సగం మాత్రమే మనకు చేరుట సంభవించి యావత్తు బాకీ రద్దు అయిపోవునేమో అని కొందరు సభ్యులు వాదించారు.

ఇవివరలో నిజానా శాఖా మంత్రిగా నుండినట్టియు ప్రస్తుతము స్థానిక ప్రభుత్వ శాఖా మంత్రిగా నున్నట్టియు సూరెంటేగారు అందుకు ప్రత్యుత్తర మొసంగుచు యిలా అన్నారు.

అయిరోపా ఖండ రాజ్యాలలోని పలువిధ వస్తుసామగ్రి సంపద యిప్పుడు బ్రిటిషువారి వశమై యున్నది. బ్రిటిషు సరకులకు అక్కడ మంచి వ్యాపారావకాశం ఉన్నది. బ్రిటను యిటువంటి స్థితిలో బాకీలను ఎగబెట్టుటగాని, వలసపొమ్మనుట అపహరించుటగాని సంభవించదు. బ్రిటను తన సర్వశక్తులను వినియోగించి తన వస్తు ఉత్పత్తిని అత్యధికంగా వృద్ధి చేసికోగలదు.

ఇప్పుడే స్వరాజ్యం కావాలన్నవారికి-

కార్యవర్గ ఉద్యోగాలు తృప్తినివ్వలేవు

డా॥ ముఖర్జీ ప్రకటన

చెన్నపురి, జూలై 7: "మేము వేవెల్ ప్లానును ఎదిరించటానికి కంకణం కట్టుకున్నాం. ప్రత్యక్షచర్యకే పూనుకొంటామో, అప్రత్యక్షచర్యకో పూనుకొంటామో చెప్పలేనుగాని ఏదో చేసితీరుతాం" అని శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు నిన్న సాయంత్రం త్యాగరాయనగరంలో జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో వేవెలుప్లానూ అమలులోకి వస్తే హిందూ మహాసభవారు ఏ విధంగా ప్రతిఘటించదలచారని మా ప్రతినిధి అడగ్గా చెప్పారు. ఏ ప్రతిఘటన మార్గాలు అవలంబిస్తారో బహిరంగంగా చర్చించటం సాధ్యంకాదన్నారు. కార్యవర్గంలో కాంగ్రెసువారు మీపేరు సూచిస్తే అంగీకరిస్తారా అని అడగ్గా అది 'అయితే గియితే' వ్యవహారం గనుక సమాధానం చెప్పలేమన్నారు. అయినా ఇల్లా చెప్పారు. ఈ బ్రిటిషు రాజ్యాంగయంత్రంలో ఇరుక్కుపోయినవారు తప్పించుకురావటం చాలా కష్టం. ఎంతటి మహామహుడైన ఏంప్రయోజనం ఉండదు. నెహ్రూ విదేశాంగమంత్రి అయినాసరే ఈ చట్రంలో అతని ప్రతిభ ఏమీ రాణించదు. నేను 11 నెలల అనుభవంతో ఈమాటలు చెబుతున్నాను. నంగదేశంలో వస్త్రాలు కొనామన్ని ఆపలేకనే బ్రిటిషువారు ఊరుకున్నారా? వాళ్ల వ్యాపారానికి ఆటంక కారణంవల్లనే."

స్థిర కార్యవర్గం

"కార్యవర్గాన్ని గూర్చి చెబుతూ మీరు గమనించారో లేదో ఈఉపకార్యవర్గాన్ని శాసనసభకు బాధ్యతలేకుండా చేసి, చలనంలేని కార్యవర్గంగా చేసినట్లు ఎమెరీ చెప్పాడు. భారతచరిత్రలో ఇదికని విని ఎరుగని అపూర్వ విషయం. ఈ మహాప్రవాహంలో ఈ హంశాన్ని ఎవరూ గమనించినట్లులేదు. ఈఅసర్థము శాశ్వతమైపోతుందేమో."

విఫలమైతే

వేవెల్ ప్లాను విఫలమైతే జాతీయ పక్షాలన్నీ కట్టుగా స్వరాజ్యానికి కృషి చెయ్యడం ఇప్పటికైనా అగత్యం. ఆగస్టు విప్లవంలాంటిది ఈ సారి వస్తే, ఈసారి ఖండితంగా విజయం మనకు వచ్చి తీరాల్సిందే. స్వాతంత్ర్యాన్ని లాక్కోవటానికి ఈ కార్యవర్గంలోకి వెళ్లామనటం కాంగ్రెసు విప్లవరహస్యాన్ని విసర్జించటమే దీనిపని ఇష్టాన్నిభగ్నం చేస్తామనుకుంటే అదేమన్ని మింగేసింది. ఇప్పుడు మళ్లీ 1918 కి వెనక్కి జరిగాం. వైస్రాయి అకారణంగా వీటో ఉపయోగించనవలాసికీ, వెనకరాష్ట్రాల్లో గవర్నర్లు ఇచ్చిన వాగ్దత్తాలకు హస్తిమశకాంతరం ఉంది. కేంద్రంలో వచ్చిన ఈహిందూ ముస్లిం సమానసూత్రం రాష్ట్రాలన్నిటికీ గూడా పాకేప్రమాదంగూడా ఉంది. ఇప్పుడు మనం ఊరుకుంటే అంతపనీ జరుగుతుంది."

'పనికి రాదు'

డా॥ ముఖర్జీగారు తొలుత ఉపక్రమణ వచనాల్లో ఇల్లా చెప్పారు:

"వేవెల్ ప్లానంటే హిందువుల్లో అగ్రహానలంరగులుకుపోతోంది. ఇది ఒక్క హిందువుల్లోనేకాదు. జాతీయవాదులందరిలోగూడా. దీన్ని అదనుగా హిందూ హక్కుల రక్షణకు భారతజాతీయ సాంఘిక సూత్రరక్షణకు దీక్షతో కృషి చెయ్యాలి. కాంగ్రెసు కులసంస్థకాదనటం వల్ల ఇది పనికిరాదూ అంటే ఇది పనికి రాదని చెప్పలేనిసంకట ఉన్నితిలో పడిపోయింది. స్వరాజ్యం ఈక్షణంలో కావాలనే చైతన్యం కలిగిన భారతీయులు కార్యవర్గ స్థానాలతో తృప్తిచెందరు. కార్యవర్గంలోకి ఎంతటి అగ్రేసరులు, ఎంతటి ఉత్తమోత్తములు ప్రవేశించినా బ్రిటిషుసామ్రాజ్య చట్రం అడించినట్లు ఆడవలసిన బొమ్మలైపోతారు. అయితే మన పెద్దలు కొందరు అందులోకి జేరుతున్నారు. బయట కొందరు గట్టిగా మాట్లాడేవారు ఉండాలి. వారికి వీరు అండగా ఉండవచ్చు. మమ్మల్ని ఆలెక్కలో వేసుకోవచ్చు. వైస్రాయి కార్యవర్గం పూర్తిగా అయినా భారతీయార్థం గాకుండా, శాసనసభకు బాధ్యతలేయ్యకుండా, సభ్యుల్లో సైతం పరస్పరబాధ్యతలేకుండా, వీటన్నిటికీ అధికారం ముట్టుకోకుండా, భారతకార్యదర్శి అధికారాలు అజేయంకాగా, వీటన్నిటికీ అడుగున కులతత్వాలు వేరుపురుగులై కొలుస్తూ ఉండగా, దేశబాహుళ్యమైన ఆహార, వస్త్ర మహాలను ఎల్లా ఎదుర్కొంటారో దురూహ్యం.

మాస్కోలో చైనా ప్రధాని

మంగోలియా ప్రధానిగూడా వచ్చారు

లండన్, జూలై 7.

సూర్యప్రాచ్యయుద్ధం, ఏషియాభవిష్యత్తును చర్చించటానికి చైనాప్రధాని డా॥ సూంగ్ గారు వారంక్రితం మాస్కోకు వెళ్లారు. చైనాప్రతినిధులను ఆహ్వానించిన బహిరంగసభల మాట తప్పితే వేరేవార్త లేమీ తెలియటంలేదు. అయితే రాయబారాలు చాలదూరమే నడుస్తున్నాయనటానికి సూచనలు కనిపిస్తున్నవి. టైటర్ మంగోలియా ప్రధాని మార్షల్ భాయి బాల్సన్ గూడా చైనాలోనే ఉన్నాడు. చైనా-రష్యా సంధిప్రకారం ఈప్రాంతం చైనాలోని అంతర్భాగమే. మంచూరియా, కొరియాల విషయంలోలాగే చైనా రిపబ్లిక్‌లో ఈ ప్రాంతాలు పూర్వహోదాను పొందటానికి రష్యా అంగీకరించటం లేదట. మంగోలియా ప్రధానిగూడ వచ్చాడనటంచేత, ఆ రాజ్యాల భవిష్యత్తునుగూర్చి చర్చించటానికి వచ్చాడనుకోవాలి. చైనాలో అంతర్భాగంగానే ఈ ప్రాంతాలను పరిగణించాలని చైనా పట్టు. అందువల్ల ఈ విషయమై సమాధానానికి ఆధారం ఉన్నదో లేదో చెప్పటం కష్టం. సంభాషణలు రష్యా ప్రాచ్యయుద్ధంలోకి దిగటందాకా జరగవచ్చు.

జపాను ప్రత్యేక రాయబారి

సూంగ్ రాయబారాల్లో తమ పలుకుబడిని వినియోగించటానికి జపాను ప్రయత్నిస్తోందని బ్రిటిషు వర్గాలవారు నమ్మటం లేదు. గోరోమొరోషిమా జపాను ప్రత్యేక రాయబారి టోక్యోనుంచి తిరిగి వచ్చాడని టోక్యో రేడియో చెప్పింది.

బర్మా భారతీయులు

బొంబైలో సభ

బొంబై, జులై 7: ఇది వరకు బర్మాలో ఉన్న భారతీయులు మళ్లీ బర్మా వెళ్లటానికి, వారిని అక్కడ ఎదుర్కొనే సమస్యలను చర్చించటానికీ బర్మా భారత వాణిజ్యసభవారు రొక సమావేశాన్ని ఏర్పరచారు. రాజా సర్ అన్నామలై చెట్టియారు అధ్యక్షతవహించారు. చాలా మంది ప్రతినిధులు వచ్చారు.

సర్ అన్నామలై చెట్టిగారు ఇల్లా చెప్పారు. బర్మాలో చిక్కిపోయిన భారతీయులు భారతదేశములోని తమ ఆలుబిడ్డలను చేరేట్లు చెయ్యాలి. బర్మా వెళ్లటానికి బ్రిటిషువారికెల్లాంటి సహాయం చేస్తున్నారో భారతీయులకు అవేసూచనలు చెయ్యాలి. అక్కడ పౌరప్రభుత్వం వచ్చినతరువాత భారతీయులను యథాప్రకారంగా వ్యాపారం చేసుకోనివ్వాలి. భూములు, ఎంతవరకు పాడైనాయో, ఏస్థితిలో ఉన్నాయో, ఇళ్లూ ఆస్తులూ ఏమైనాయో విచారించటానికి ఒకసంఘాన్ని నియమించి అక్కడికి పంపాలి. స్వపరిపాలిత దేశాలుగా భారతదేశం, బర్మాకూడా సంధిచేసుకోవాలి. బర్మాలోని భారతప్రతినిధిని పైకమిషనరు హోదాకు తేవాలి."

డా॥ బరేవారు బర్మా ప్రభుత్వచట్టాలన్ని సవరిస్తేనేగాని ప్రయోజనం లేదనీ' చెట్టిగారుచెప్పిన హంశాలన్నీ జ్ఞప్తిఉంచుకొంటామనీ సీస్లూలో ఈ విషయమై చర్చించబోతున్నామనీ, అప్పుడు చాలా సమస్యలు తేలవచ్చుననీ చెప్పారు,

ముస్లింలీగ్ కార్యసంఘసభ

సీస్లూ, జులై 8: ముస్లింలీగు కార్యసంఘ సమావేశం ఈ పూట 10 గంటలకు మొదలై 12-50 వరకు జరిగినది. తిరిగి సాయంత్రం 5 గంటలకు ప్రారంభిస్తుంది. 12 గంటలకు, జిన్నాగారు వైటికి పోయారు. నవాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ అపుడు అధ్యక్షత వహించాడు.

ముస్లింలీగు కేంద్రశాసనసభ పార్లమెంటరీ బోర్డుల నిమిత్తం పెట్టిన విధి నిబంధనలను కార్యసంఘంవారు ఆలోచించారని, మధ్యాహ్న సమావేశంలో యీ చర్చ యింకా జరుగుతుందని అనుకుంటున్నారు. జిన్నా వైస్రాయిని కూచి వచ్చిన తర్వాత కార్యసంఘ సమావేశానికి వస్తారు.

పద్మనాభరావు స్మారక వసతిగృహం

12 న తేదీ ప్రారంభోత్సవం

శ్రీ టి. జయ్యర్‌దాసు ఇలా వ్రాస్తున్నారు:

నిమ్నబ్రోలులో ఏర్పాటుచేయబడిన పి. పద్మనాభరావు స్మారక హరిజన వసతిగృహం ప్రారంభోత్సవం ఈనెల 12 వ తేదీన మాజీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి. యస్. మూర్తిగారిచే జరుపబడును.

వచ్చినవారందరికి అగిరాపుకపు శేషగిరిరావుగారు ఆతిథ్యం ఇస్తారు.

రాజకీయ ఖైదీల విడుదల

కలకత్తాసభ తీర్మానము

కలకత్తా, జులై 6: రాజకీయ ఖైదీలందరిని, ముఖ్యంగా బెంగాల్ నాయకులు శ్రీ శరచ్చంద్రబోసుగారిని వెంటనే మరతులేమియు లేకుండ విడుదల చేయవలెనను తీర్మానము నేడు హౌరాలో జరిగిన మహాసభవారిచే ఆమోదింపబడెను. విచారణలేకుండ నాల్గుసంవత్సరములు శరచ్చంద్రబోసుగారిని బందిఖానాలో నుంచు అగత్యము లవలేశము గూడ లేకపోయెననిన్నీ ఇంకను ఆయనను బందిఖానాలో వుంచుటకు నాకులేదనిన్నీ సభవారి అభిప్రాయపడిరి. రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయనిది బ్రిటిషు ప్రభుత్వమునకును భారతదేశమునకును మధ్య స్థిరమైన రాజకీయ పరిష్కారమేమియు కుదురజాలదని సభవారు ప్రకటించిరి.

అసామ్ విద్యార్థి సభ తీర్మానము

గౌహాతీ, జూలై 8: శ్రీ శరచ్చంద్రబోసు, జయప్రకాశ్ నారాయణ్ మున్నగు రాజకీయ ఖైదీలందరిని వెంటనే విడుదల చేయవలెననిన్నీ, ఆసామ్ నందలి ప్రజా సేవకులపై విధించిన నియమనిషేధములు తొలగింపవలెననిన్నీ, సప్తమ ఆసామ్ రాష్ట్రీయ విద్యార్థి మహాసభవారు తీర్మానించిరి. సభకు పులకేశ్ సర్కార్ గారు అధ్యక్షత వహించిరి.

దేశమునకై ప్రాణములర్పించిన ధీరులకు సభవారు ప్రశంసించి యిప్పుడు యింకను కష్టపడుచున్న వారి యెడల సానుభూతి వెల్లడించిరి.

ఆహారపదార్థముల సరఫరా, కంట్రోలు విషయమునను, రాష్ట్రములో పౌరసత్వ హక్కుల పునరుద్ధరణ విషయమునను వివిధ పక్షముల నాయకులు చేసికొన్న ఒడంబడికను ఆసామ్ ప్రభుత్వమువారు అమలు చేయకపోవుటను సభవారు నిరసించిరి.

డిగాలివాషింగ్టన్ ప్రయాణం

త్రిరాజ్య సమావేశానంతరము

పారిస్, జూలై 6: అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు ట్రూమన్ పిలుపుపు జనరల్ డిగాలి అంగీకరించినట్లున్నూ ఆగస్టు మాసములో సంచారము చేసేటట్లున్నూ అధికారిత్యా యీ రోజు మధ్యాహ్నము యిక్కడ ప్రకటించడము అయింది.

మూడు పెద్దరాజ్యాలవారి సమావేశమున్నూ అయిపోయిన తరువాత డిగాలి వాషింగటను వెళుతాడు. ఫ్రాంసు-అమెరికా సంయుక్త రాష్ట్రాలకు సంబంధించి సంతరవరమున్నూ రాజకీయ ఆర్థిక విషయాలను గురించి చర్చిస్తారని తెలుస్తూ ఉంది.

నాయకత్రయ సభ: ఇంకా 10 రోజులవ్యవధి?

లండన్, జూలై 7: నాయకత్రయ సమావేశానికి ఇంకా 10 రోజులవ్యవధి వున్నట్లు ఇక్కడ నమ్మకమైనవారిద్వారా తెలుస్తున్నది. నాయకత్రయ సమావేశం జరగడానికి ముందుగానే బ్రిటిష్, అమెరికాలు కొత్తపోలిష్ ప్రభుత్వాన్ని గుర్తించడంవల్ల ఒక సందిగ్ధావస్థ తొలగిపోయిందనే ఆనించవచ్చు.

పోలెండు, జక్కోస్లావేకియా సరిహద్దు తగాదా

లండన్, జూలై 7: పోలెండు, జక్కోస్లావేకియా సరిహద్దులలో టెస్చెన్ అను పట్టణము కలదు. ఇచ్చట అనేక గనులు కలవు. కొప్పరైల్వేకేంద్రము గూడను. ఈపట్టణము విషయమై ఉభయదేశములకు చాలకాలమునుండి తగాదా యేర్పడియుండెను. ఇందువిషయమై పోలెండు, జక్కోస్లావేకియాలమధ్య యింకను చర్చలు జరుగుచున్నవని నేటిరాత్రి పోలెండు అధ్యక్షుడు బ్రానిస్లావ్ బీరియటు చెప్పినట్లు మాస్కోరేడియో ప్రకటించెను.

ద.ఫ్రాన్సులో చర్చిల్ విశ్రాంతి

మాడ్రిడ్, జూలై 7: బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌గారు నేటిపగ్యాహ్నము ద.ఫ్రాన్సునందలి హెండాయి చేరిని స్పిఫ్రాన్స్‌ఫిలిష్ న్యూస్ ఏజన్సీ ప్రకటించుచున్నది.

చర్చిల్‌గారు భోజ్యాపమీతంగా విహారములో బోర్డోవద్ద సాయం 4-10 గంటలకు విహారములో హెండాయికి బయలుదేరివల్లిరని పారిస్ వార్త తెలుపుచున్నది.

